# అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, నవంబర్11: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొల్లూరు, నిడుగుర్తి, పెద్దజట్రం గ్రామాల్లో పర్యటించిన ఆయన ఆయా గ్రామాల్లో బీరలింగేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను సాదరంగా స్వాగతించిన కుల పెద్దలు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ బండారు తిలకం దిద్దారు. అయిదో సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌రెడ్డి, సమృద్ధి, విజయసింహారెడ్డి, తిరుపతిగౌడ్, గోవిందరాజు పాల్గొన్నారు.



కొల్లూరులో బీరలింగేశ్వర స్వామిని దర్శించుకొని వస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## ఘనవిజయం సాధించాలంటూ..



దత్తక్షేత్రంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ టౌన్, నవంబర్ 11: అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఘనవిజయం సాధించాలంటూ బీఆర్ఎస్ నాయకులు శనివారం మండలంలోని దత్త క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, పస్పుల సర్పంచ్ దత్తు మాట్లాడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తూ మక్తల్ నియోజకవర్గం తన ఇల్లుగా భావించి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటున్న చిట్టెం రామన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం నిరంతరం కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఎవరెవరో కొత్త నాయకులు వస్తూ ఓటర్లను అభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వారు చెప్పే మాటలు నమ్మకుండా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు రవీందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, అంకెన్‌పల్లి గోపి, చిట్యాల రహమత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకుడు చిట్టెం చాణక్యరెడ్డి



ఊట్కూర్‌లో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

ఊట్కూర్, నవంబర్11: సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి భారీ మెజార్టీతో తెలిపించాలని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని శ్రీరాంనగర్, భరత్‌నగర్, గద్వాల్‌గేరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దందని, పేదలకు ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, రైతు బంధు, రైతు బీమా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, శివరామరాజు, హన్మంతు, జగదీష్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి,వెంకటేశ్‌గౌడ్, తరుణ్, శివారెడ్డి, మహేశ్‌రెడ్డి, ప్రేమ్‌సుధాకర్, అంజి, నర్సింహా పాల్గొన్నారు. ఆలాగే బిజ్వారం, కొత్తపల్లి, సంస్థాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## ప్రజా సేవకుడికి పట్టం కట్టాలి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



అమరచింతలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింత, నవంబర్11: నిత్యం ప్రజా సేవకే అంకితమైన చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మూడో సారి పట్టం కట్టాలని మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు చుక్క ఆశిరెడ్డి, నాగల్ కడ్మూర్ సర్పంచ్ రాజేశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీనువాస్‌గౌడ్ ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలోని 6వ వార్డు, వివిధ గ్రామాల్లో వారు ఎమ్మెల్యే చిట్టెంకు మద్దుతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

కృష్ణ, నవంబర్ 11 : మండలంలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద శనివారం అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఎక్సైజ్, పోలీస్ ఎస్ఎస్‌బి సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహిస్తుండగా మాగనూర్ మండలం కొల్పూర్ గ్రామానికి చెందిన రవీందర్ ద్విచక్ర వాహనంపై ర్ణాటక నుంచి 9 లీటర్ల మద్యం బాటీళ్లు తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం విలువ రూ.8500 ఉంటుందని తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ శ్రావణ్‌కుమార్, ఎంవీఐ శిల్ప, ఎస్ఎస్‌బి బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టెం రామన్న విజయానికి కృషిచేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్

ఆత్మకూరు, నవంబర్ 11: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం ఐక్యంగా కృషిచేద్దామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని మూలమల్ల, గుంటిపల్లి తదితర గ్రామాల్లో గ్రామస్థాయి సమన్వయ కమిటీ, బూత్‌స్థాయి కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషిచేయాలన్నారు. మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ మక్తల్ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిట్టెం రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏ వర్గాన్ని విస్మరించకుం డా సంక్షేమ పథకాలందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు, క్షేత్ర స్థాయిలో పార్టీలకతీతంగా అందరికీ పథకాలు అందేలా చేసిన ఘనత చిట్టెం రామన్నకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలంటూ మోసం చేసేందుకే వస్తున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మితే అరిగోస తప్పదన్నారు. గడప గడపను మొక్కుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ విజయ భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ అద్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మికాంత్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వీరేశ లింగం, మణివర్ధన్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి సంబురాలు



దీపాలు వెలగిస్తున్న చిన్నారులు

ఊట్కూర్, నవంబర్11: మండలంలోని ఎర్గట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ సావిత్రిబాయి ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి పటాసులు కాల్చారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. దీపావళి పర్వదిన ప్రాముఖ్యతను చిన్నారులకు తెలిపారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు

కృష్ణ, నవంబర్ 11 : మండలంలోని గుడెబల్లూర్ పంచాయతీ పరిధిలోని తెలంగాణ– కర్ణాటక సరిహద్దు బార్డర్ చెక్ పోస్ట్ , చేగుంట చెక్‌పోస్టువద్ద శనివారం వాహనాల తనిఖీ చేపట్టినట్లు ఎసై విజయ్‌భాస్కర్ తెలిపారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఆత్మకూరు, నవంబర్ 11: మండలంలోని మూలమల్ల గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు యుగంధర్‌రెడ్డి నేతృత్వంలో దాదాపు 30 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును చూసే పార్టీలో చేరుతున్నట్లు యుగంధర్‌రెడ్డి, ప్రవీణ్‌లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి గెలుపుకోసం తామంతా కృషిచేస్తామని కొత్తగా పార్టీలో చేరిన వారంతా ప్రతినబూనారు. కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీఎస్ అద్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మికాంత్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ కమిటి వైస్ చైర్మెన్ వేణుగోపాల్‌రెడ్డి, గ్రామపార్టీ అద్యక్షుడు భీమన్న, నాయకులు ఆనంద్‌గౌడ్, వెంకట్రాములు, రామారావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు